51

# ఎన్నడూ లేని మరెన్నడూ ఉండబోని యుద్ధం

## (16:13, 14, 16-21)

సింహ గర్జనం చేస్తున్న తుపాకీలు, ప్రేలుతున్న బాంబులు, గాలి మారణహోమంతోను తూటాల వాసనతోను నింపబడినదై, గొప్ప సైన్యాలు, దాడి ప్రతి దాడులు, మొదట ఒక పక్షం జయించడం తరువాత రెండవ పక్షం – "ఆర్మగెద్దోను యుద్ధం" అలా జరుగుతుందని అనేకమంది దృష్టి ఉంచుతారు. మితిమీరిన ఊహ నేను చేశానని నేను నిందించబడ్డాను, కాని ఈ "యుద్ధాన్ని" చిత్రించేవారితో పోల్చితే నాకు ఊహయే లేదు.

"ఆర్మగెద్దోను యుద్ధం" ఎంతగా ప్రజాభిమానాన్ని పొంది హృదయ స్పందనను కలిగిస్తుందంటే, ఇప్పుడు నేను చెప్పబోయేదానికి నేను దుఃఖపడుతు – కాని ఆర్మగెద్దోను యుద్ధమనేది లేదు అని చెప్పవలసియుంది. "యుద్ధము" అనే పదానికి ఉమ్మడిగా అంగీకరించే ఏ నిర్వచనం ప్రకారమైనా, అక్షరార్థంగా ఆర్మగెద్దోను యుద్ధమనేది లేనే లేదు. ప్రకటన 16వ అధ్యాయంలో కన్పించే దర్శనంలో సహితం, ఆర్మగెద్దోను యుద్ధమనేది సంభవించనే లేదు. ఇది ఆశాభంగం కలిగించడమేయని నేనెరిగినా, దానితోనే నేను ఉంటాను. నా ప్రతిపాదనను నేను యింకను రుజువు చేసికొనవలసియుంది. ప్రకటన 16:13–16లో ప్రభువు ఏమి బోధిస్తున్నారో కూడ నేను వివరింపవలసియుంది. ("మంచివారికిని," "చెడ్డవారికిని" మధ్య భౌగోళిక కాల్పులు జరగడాన్ని గూర్చి ప్రవచించ డంకంటె ఎక్కువ ప్రాముఖ్యమైనది ఆయనకుంది.)

ఆలోచనలో ఉన్న ఈ యుద్ధాన్ని ప్రకటన గ్రంథం ముమ్మారు ప్రస్తావిస్తుంది: 16:14; 19:19; 20:8.[1] ఆంగ్లంలో, ఈ లేఖన భాగాల్లో పలువిధములైన పదాలు వాడబడ్డాయి, కాని గ్రీకులో మాత్రం ఒకే పదాల ప్రయోగం జరిగింది: *ton polemon,* దానికి అక్షరార్థం "యుద్ధం" (లేక "రణరంగం").[2] Definite article[3] ఉపయోగం ఒకే యుద్ధాన్ని సూచిస్తుంది – అది మూడు కోణాల్లో గుండా చూడబడింది. వీటిలో ప్రతి లేఖన భాగాన్ని ఉదహరించడానికి తగినట్టు దృశ్యాన్ని గీయమని నేను Brian Wattsను అడిగాను. చదివే ప్రత్యేకమైన దృశ్యాన్ని స్థాపించే వివరాలకొరకు మార్చుతూ ఉండమని అతని అడిగాను. (16వ అధ్యాయములో వివరించిన "యుద్ధమును" గూర్చి ఈ పుస్తకంలోని "ఏడవ పాత్ర"[4] వివరణలో చూడు, అంటే నా ఉద్దేశమేమో మీరు చూస్తారు.) చిత్రాలు తయారీకి యిది శ్రేష్ఠమైన పద్ధతి కాకపోవచ్చు, కాని ప్రకటన పలికే ముగిసిపోయిన ఒక్క "యుద్ధాన్ని" గూర్చిన సత్యాన్ని అది బలపరచుతోంది.

"యుద్ధానికి" సంబంధించి పూర్తి వర్ణన 19వ అధ్యాయంలో కన్పిస్తుంది, గనుక వివరాలను చర్చించడానికి ఆ అధ్యాయం వచ్చేవరకు వేచియుంటాను. ఏదియెలాగున్నా, "యుద్ధానికి" "ఆర్మగెద్దోననే" దాన్ని జనులు తగిలించినందున (లోకం ఉన్నంతవరకు అది "ఆర్మగెద్దోను యుద్ధమని" తెలియబడుతుంది అందుకు సందేహం లేదు), ఈ సందర్భంలో దానిమీద మనం కొంత సమయం గడుపుదాం.

16:13-16 గుండా మనం పయనించేటప్పుడు, నాతో కూడ నిలిచియుండు. చివరికి ఎలాగైన "మెగిద్దో పర్వతము" వద్దకు చేరుకుంటాం: ఆర్మగెద్దోను.

## పాల్గొనువారు అసహ్యులు (16:13, 14ఎ)

డ్రామాలో ఒక చిన్న తుంపుకు[5] పాత్రధారులను పరిచయం చేస్తూ "ఆర్మగెద్దోను యుద్ధం" అని పిలువబడే వర్ణన ఆరంభమౌతుంది: "మరియు ఆ ఘటసర్పము నోటనుండియు,[6] క్రూరమృగము నోటనుండియు, అబద్ధప్రవక్త నోటనుండియు కప్పల వంటి మూడు అపవిత్రాత్మలు బయలువెడలగా[7] చూచితిని" (13 వ.). (పేజీ 155 చూడు.)

ఘటసర్పము (12:3, 4), క్రూరమృగము (13:1, 2), అబద్ధ ప్రవక్తయు కట్టకట్టుకున్నట్టు యోహాను చూచాడు. "అబద్ధ ప్రవక్త" అని ఉపయోగించడం యిదే మొదటిసారి; అయితే, మనం గతంలో గుర్తించినట్టు, యిది 13:11 యొక్క భూ మృగము. 13:12-17లోని భూ మృగము యొక్క కార్యకలాపానికి 19:20లోని అబద్ధ ప్రవక్త వర్ణనకు పోల్చి చూడు: "మృగమును, దానియెదుట సూచక క్రియలు చేసి దాని ముద్రను వేయించుకొనినవారిని ఆ మృగపు ప్రతిమకు నమస్కరించినవారిని మోసపరచిన ఆ అబద్ధప్రవక్తయు ... ."

అపొస్తలుడు కనిపెట్టుచుండగా, "కప్పలవంటి మూడు అపవిత్రాత్మలు" అపరిశుద్ధమైన మూడింటి నోళ్లనుండి బయలువెడలాయి. 14వ వచనంలో ఈ "అపవిత్రాత్మలు" "దయ్యముల ఆత్మలని" పిలువబడ్డాయి. ఇవి స్నేహ భావంతో కూడిన జీవులు కావన్న సంగతి విదితమే. ఈ "అపవిత్రాత్మలు" ప్రభువైన యేసుచే వెళ్లగొట్టబడిన దయ్యములుగా సువార్త రచనలు వర్ణిస్తాయి (మార్కు 9:25; లూకా 9:42).

"కప్పలవంటివని" ఈ ఆత్మలు ఎందుకు వర్ణించబడ్డాయి?[8] కొందరు వ్యాఖ్యానకర్తలు "అపవిత్రమైన" అనే పదాన్ని నొక్కి చెప్తుతారు: మోషే ధర్మశాస్త్రం క్రింద కప్పలు ఇశ్రాయేలీయులు తినకూడని "అపవిత్రమైన" జీవులు (లేవీయకాండము 11:1-12 చూడు).[9] ప్రకటన 16లో నిర్గమకాండపు భాష విరివిగా వినియోగించబడినదానిని సూచిస్తూ ఈ కప్పలు ఐగుప్తులోని కప్పల తెగుళ్లకు కొందరు రచయితలు జతచేస్తారు (నిర్గమకాండము 8:1-15). ఇది సాధ్యమే (అది అలా అయ్యుండవచ్చు కూడా), ఐగుప్తులోని కప్పలు పెద్ద రోత కాగా, ప్రకటనలోని కప్పలు బహు కఠోరమైన ఉద్దేశంతో కూడినవైయున్నాయి.[10]

కప్పల అలంకారాన్ని పరిశుద్ధాత్మ వినియోగించడంలో, అధికమైన గుప్త విశేషం లేదాయని నేను ఆశ్చర్యపోతాను: అసహ్యంగాను రోత పుట్టించే జాతిలో కప్పలు అధికమైన

మార్కులు సంపాదిస్తాయి, కాని అవి నిజంగా పశ్చిమ పాయింట్ మెటీరియలా?[11] Colonel Kermit,[12] General Green, and Captain Croak చే నడిపించబడే సైన్యంలో పని చేయడానికి నీవు ఎలా ఫీలౌతావ్?

కప్పలంటే యిష్టపడేవారికి నేను ముందుగా క్షమాపణ చెప్పుకుంటాను, కాని నేను చూడగలిగినంతమట్టుకు, కప్పలంత పనికిమాలినవి చాలా తక్కువ జీవులుంటాయి.[13] కప్ప వేరే కప్పలను పుట్టించడంకంటె ఎక్కువ ఏమి సాధించియుంటుంది? వాటి సైనిక సాహసానికి సంబంధించి, ఉత్సాహములేని, వికారమైన, విసుగుపుట్టించునట్టి జీవులంటే నాకు యిష్టం లేదుగాని, వాటికి నేను *భయపడను*.

మూడు అపవిత్రాత్మలను గీయడానికి Brian సిద్ధపడినప్పుడు, మూడు వికారమైన నీచపు కప్పలను గీయుమని నేను అతని అడిగాను – చేతిలోని ఆయుధములతో భూ రాజులను సైన్యంలో చేర్చుకొనడానికి సిద్ధంగా ఉన్నట్టు – ఎంత వికారంగాను, హీనంగాను వాటిని గీయాలో గీచాడు గాని, అవి యింకా పరిహాసమైనవిగానే కన్పిస్తాయి, కదా?

ఘటసర్పము వాని సహచరులతో కలిసి ఏర్పాటు చేయబడిన యుద్ధం నాశనానికే అనడానికి మొదటి సూచన ఏమంటే – భక్తిహీనమైన త్రికము సైన్యంలో సిబ్బందిగా గాని, నాయకులుగా గాని వారు చేర్చుకో గలిగేది కొన్ని కప్పలను మాత్రమే.

## నిష్ఫలమయిన పన్నుగడ (16:14బి)

వారి మిలిటరీ దండయాత్ర సంపూర్ణంగా ఓడింపబడతుందనడానికి రెండవ సూచన ఏమంటే – వారు ముగ్గురు కలిసిన యుద్ధ పన్నాగం అంత ఎక్కువగా పోతే మూగదైయుంది. 14వ వచనం ఆ ప్లానును, కప్పలను వర్ణించుతూ తెలుపుతుంది: "అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే"[14] (16:14ఎ). ఆ "సూచనలు" "మోసము చేయు అద్భుతములై" యుండవచ్చు (2 థెస్సలొనీకయులకు 2:9; NIV) అబద్ధ ప్రవక్తచే అవి చేయబడేవి.[15]

కప్పలవంటి ఆత్మలు ... "లోకమంతట ఉన్న రాజులను" పోగు చేయవలెనని వారి యొద్దకు బయలువెళ్లాయి (14బి వ.).[16] అవి ఎగురుకుంటూ గారడీలు చేస్తూ మంత్ర తంత్ర కార్యాలలో చొరవ కలిగించుకొంటూ, కాలమంతా బెక బెకలాడుతూ, "తమ మాటలను ఆలకించే రాజుల చెవులలో తమ రాజు యొక్క గొప్పతనాన్ని చాటుతూ వెళ్లడాన్ని నేను చూడగలను."[17] వాటి ప్లానంతా "సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న [రాజులను, వారి సైన్యాలను] పోగుచేయడమే" (16:14సి). "సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధము" అనే ప్రయోగాన్ని గుర్తించు. Leon Morris యిలా రాశాడు,

> ఇది చివరి దినం యొక్క బహుగా ప్రతిధ్వనించే వర్ణనయైయుంది. మహా అనేది తక్కువైన దినాలను వేరుచేస్తుంది. అది దేవుని దినమేగాని నరుని దినం కాదు. ... అది దేవుని ఉద్దేశపు ఉచ్ఛ స్థితితో సంబంధం కలిగినదైయుంటుంది. భూ లోకపు శక్తి యావత్తు ఎదుట దేవుని శక్తి సర్వోత్కృష్టమైనదిగా మనకు గుర్తు చేయబడుతుంది.[18]

Jim McGuiggan అభిప్రాయంలో, ఆత్మలు కేవలం అపవిత్రమైనవి మాత్రమే కాదు, "బుద్ధియందు కురచవి కూడా."[19] అవి చేసేవన్నీ దేవుని సంకల్పంలోనికి సరిపోతాయి (ఈ విషయం తరువాత అధ్యాయం బయలుపరచుతుంది. భూ రాజులకు సంబంధించి, "దేవుని మాటలు నెరవేరువరకు వారు ఏకాభిప్రాయము గలవారై" యున్నారు [17:17ఎ].)

దయ్యపు యుద్ధ పన్నాగం ఆదినుండి[20] నాశనమయ్యేదే. కప్పలు (బెక బెకలాడు) శబ్దం చేయనే చేతనైయున్నాయి, కాని యింకా ఏమీ చేయనేరవు. ఈ సందర్భంలో, ఒక టన్ను ఉద్రేకాన్ని కలుగజేయునవే గాని ఒక ఔన్సు ఫలితం కూడ ఉండదు.

## తగని చోటు (16:16)

కడపటి – బహు ప్రాముఖ్యమైన – సూచన యుద్ధం నాశనమౌతుందనేది 16వ వచనంలో కన్పిస్తుంది: "హెబ్రీ భాషలో హార్‌మెగిద్దోనను చోటుకు వారిని పోగు చేసెను." కడకు మనం ఆర్మగెద్దోనుకు వచ్చాం.

ఈ పేర్లు స్పెల్లింగును గూర్చి ప్రశ్న ఉన్నట్టు నీవు గమనించియుండవచ్చు. కొన్ని చేతిప్రతులలో పేరులో మొదటి అక్షరానికి "a" కి పైన స్మూత్ బ్రీతింగ్ సైన్[21] ఉంది. (ఉచ్చరణపై యిది ప్రభావాన్ని చూపదు). ఆ విధంగా "ఆర్మగెద్దోను" అనేది మనకు వచ్చింది. మరి కొన్నింటిలో "a" పైన రఫ్ బ్రీతింగ్ సైన్ ఉంటుంది (అది "ha" సౌండ్ యిస్తుంది), గనుక వారు "Har-Magedon" అని వ్రాస్తారు.

మాట యొక్క అర్థంలో కూడ కొంత ప్రశ్న ఉంది.[22] "Armageddon" (రఫ్ బ్రీతింగ్ లేకుండ) పలు రకాలైన అర్థాలు. అందులో "మెగిద్దో పట్టణం" అనేది కూడ చేరియుంటుంది. "Har-Magedon" అనేది కరెక్టు స్పెల్లింగని ఎక్కువమంది పండితులు నమ్ముతారు. har అనేది "పర్వతానికి" హెబ్రీ పదం గనుక, ఆ పేరుకు అర్థం "మెగిద్దో పర్వతము" అని వారు తీర్మానించారు.

[Megiddo] మెగిద్దోను గూర్చి ప్రాథమిక రిమార్క్సు అవసరమైయుంటాయి. పాత నిబంధనలో మెగిద్దో[23] పదకొండుసార్లు ప్రస్తావించబడింది. అది పాలస్తీనా ఉత్తర భాగంలో ఉంది. యెరూషలేముకు 60 మైళ్లు ఉత్తరంగాను గలిలయ సముద్రానికి 25 మైళ్లు నైరుతిగాను ఉంది. మెగిద్దోనుండి నైరుతిగా విస్తరించి గొప్ప మైదానముంది. 14 మైళ్లు వెడల్పును 20 మైళ్లు పొడవును ఉంటుంది. ఈ విశాలమైన స్థలం బాగుగా ఎరుకైన కొన్ని చోట్లకు నిలయమైయుంది. ఇందులో జెజ్రెయెల్ లోయలాంటివి చేరికయై ఉంటాయి (Esdraelon).

"షారోను, ఎస్ద్రాయియేల్ కనుమ ద్వారా వాటి మైదానంలో మధ్యనున్నందున మహా కీలక ప్రాముఖ్యతను మెగిద్దో కలిగియుండేది."[24] ఆ చోట, దాడి చేసేవారు ఎదురుపడేవారు. మెగిద్దో సమీపాననున్న మైదానములమీద వందలకొలది చివరి యుద్ధాలు జరిగాయి. ఒక చరిత్రకారుడు యిలా వ్రాశాడు, "ఎస్ద్రాయియేలు మైదానపు దృక్పథంలో మెగిద్దో చుట్టునున్న ఎత్తులేని కొండలు బహు అధిక సంఖ్యలో రక్తశిక్తమైన యుద్ధాలను తిలకించాయి. భూతలంమీదనున్న ఏ యితర ప్రాంతం కూడ ఎన్నడూ అలా కళంక

పడలేదు."[25] ఈ ప్రాంతంలో, గిద్యోను మూడువందల మందితో మిద్యానీయులను ఓడించాడు (న్యాయాధిపతులు 7:1–22); రాజైన సౌలు ఫిలిష్తీయులచే ఓడింపబడ్డాడు (1 సమూయేలు 31:1–6), రాజైన అహజ్యా యెహూ యొక్క అంబులతో చనిపోయాడు (2 రాజులు 9:27).

మెగిద్దో వద్ద జరిగిన యుద్ధాలలో, యూదులకు రెండు ప్రత్యేక ప్రాముఖ్యతలు సంక్రమించుకొన్నాయి: ఒకటి కనానీయుల రాజైన యాబీనుపై బారాకు దెబోరాల విజయం (న్యాయాధిపతులు 4; 5), "మెగిద్దో కాలవల యొద్ద" (న్యాయాధిపతులు 5:19). మరొకటి, ఫరో నెకోతో యోషీయా యుద్ధం చేసి మరణమొందునంతగా గాయపడడం (2 రాజులు 23:29, 30; 2 దినవృత్తాంతములు 35:22–24). "వీటిలో చివరిది, యూదా జనుల జ్ఞాపకాల్లోనికి కాలుకొంటూపోయింది. మెగిద్దో లోయవద్ద యోషీయా కొరకు పిలిపించడం, జాతీయ దుఃఖ దినంగా తరువాత కోట్ చేయబడడం మాదిరి సంభవంగా నిలిచిపోయింది [జెకర్యా 12:11]."[26]

మెగిద్దోపై కొంత పూర్వ చరిత్ర యిది యిస్తుంది. అయితే "మెగిద్దో పర్వతం" సంగతి ఏమిటి? "ప్రాచీన పాలస్తీనా దేశపు పటంవైపు తిప్పి ఆర్మెగెద్దోనును చూడు. అది తేలికగా కన్పించదు సరిగదా; దాన్ని నీవు అసలు కనుగొనలేవు. అది అక్కడ లేదు"[27] మెగిద్దో పర్వతమని పిలువబడే యొక చోటు భూగోళం మీద లేదని పండితులు సాధారణంగా అంగీకరిస్తారు [ఏకీభవిస్తారు].

> భౌగోళికంగా బైబిలు "మెగిద్దో దాని మూడు కొండల ప్రదేశము" (యెహోషువ 17:11), "మెగిద్దో దాని పల్లెలు" (న్యాయాధిపతులు 1:27), "మెగిద్దో కాలువలు" (న్యాయాధిపతులు 5:19), "మెగిద్దో లోయను" గూర్చి మాట్లాడుతుంది (2 దినవృత్తాంతములు 35:22; జెకర్యా 12:11), కాని మెగిద్దో పర్వతాన్ని గూర్చి ఏలాటి ప్రస్తావన కూడ చేయలేదు.[28]

ఇది వ్యాఖ్యాన కర్తలను కలవరపరుస్తుంది:

> సమస్య ఏమంటే మెగిద్దో గలిలయ సముద్రానికిని మధ్యధరా సముద్రానికిని మధ్యలోగల మైదానమే[29] గాని పర్వతం కాదు, జెఱ్రయేలు (Esdraelon) లోయలోని భాగమైయుంది.[30]

> … ఇక్కడ ఒక యిబ్బంది తల ఎత్తుతుంది: మెగిద్దో పర్వతం లేదు.[31]

> … విషాదకరంగా "మెగిద్దో పర్వతమని" పిలువబడే ఏ పర్వతము కన్పించదు.[32]

> ఇశ్రాయేలులో ఈ చిన్న పట్టణం ఎస్ద్రాయేలోను మైదానంలో ఉంది, మరియు దానికి ఏ పర్వతమూ లేదు.[33]

> కాని మెగిద్దో సమీపంలో ఏ పర్వతమూ లేదు. …[34]

కొందరు యీ యిబ్బందిని పరిష్కరించడానికి సాధారణ ప్రాంతంలో ఒక ప్రకృతి సిద్ధమైన రూపానికి "మెగిద్దో పర్వతమనే" కాగితాన్ని తమకు యిష్టమైనట్టు నిరంకుశంగా అంటించి యోగ్యతనిస్తారు. అంతకంటె స్వల్పమైన పరిష్కారమేమంటే, ఆలాటి స్థలం ఏదీ లేదని, పరిశుద్ధాత్మ యొక్క ఉద్దేశం భౌగోళిక సంబంధమైన స్థలాన్ని సూచించడం కాదు గాని, ఒక భావాన్ని నాటించడమని అంగీకరించడమే.[35]

అది ఏ భావన అయ్యుంటుంది? మెగిద్దో యుద్ధ భూమిగా పేరుగాంచింది. గనుక అపవాదియు వాని సహకారులచే ప్లాను చేయబడిన ఆత్మసంబంధమైన యుద్ధానికి సంబంధించి మెగిద్దో పర్వతమనేది తగిన పద ప్రయోగమైయుంటుంది. పైగా, మెగిద్దో యుద్ధాలను బట్టి లెక్కలేనన్ని కన్నీళ్లు కార్చబడ్డాయి. సాతాను యొక్క తిరుగుబాటు హృదయ వేదనగా పరిణమిస్తుంది గనుక, విపత్కర భావనను తెలపడానికి కూడ హార్‌మెగిద్దోను తగినదైయుంటుంది.

పైది నిజమైయుండగా, ఎక్కువ తెలివైనది - మరియు ప్రాముఖ్యమైన - భావన గుప్తం చేయబడియుండవచ్చు. గతంలో పేర్కొనబడిన పాత నిబంధన యుద్ధాలను జాగ్రత్తగా ఆలోచించు: *ప్రతి సందర్భంలోను, దేవుని అంగీకారపు చర్యలు గలవారు యుద్ధాన్ని జయించారు; దేవుని చిత్తానికి భిన్నమైన చర్యలుగలవారు ఓడిపోయారు.* చూపబడిన ఉదాహరణలో అత్యధికంగా యిది విదితమైయుంది, అనేక విధాలుగా మంచివాడైన యోషీయా విషయంలో అది అలా కన్పించకపోవచ్చు; 2 దినవృత్తాంతములు 35:20-25 వర్ణనకు ప్రత్యేక శ్రద్ధను చూపు. యుద్ధానికి రావద్దని ఫరోనెకో యోషీయాకు విన్నవించాడు, కాని యోషీయా, *యెహోవా నోటి మాటలుగా* పలుకబడిన నెకో మాటలను వినక మెగిద్దో లోయయందు యుద్ధము చేయ వచ్చెను (2 దినవృత్తాంతములు 35:22). "మెగిద్దో లోయయందు యుద్ధము చేయ వచ్చినవారు," "దేవుని నోటి మాటలు పలుకబడినవాటిని ఆలకింప నిరాకరించినవారు" ఓడిపోవ నియమింపబడ్డారు. ప్రకటన 16:14, 16లో సమకూర్చబడిన దుష్ట సైన్యానికి మనం దీన్ని వర్తింపజేయకూడదా? వారు (1) సర్వశక్తునికి వ్యతిరేకంగా తిరుగబడినవారు (2) "హెబ్రీలో హార్‌మెగిద్దో అని పిలువబడే చోటికి చేరుకున్నవారు." ఈ విధంగా వారు పందెంలో ఓడిపోతారని గ్యారంటీ యివ్వబడింది!

గత పాఠంలో మనం చూచినట్టుగా, *జయించడానికి (గెలవడానికి)* అసాధ్యమైన చోటికి కప్పలు తమ సైన్యాన్ని సమకూర్చాయి - ఆదినుండి అక్కడ వారు నాశనానికి నియమించబడ్డారు!

## తప్పించుకొనజాలని దండన (16:17-21)

పాల్గొన తగనివారు (అసహ్యులు) నిష్ఫలమైన పన్నుగడతో, తగని చోటికి బలవంత పెట్టబడినప్పుడు, ఫలితాన్ని ముందుగా తెలపడం కష్టం కాదు - నాశనము, అపజయము:

> ఏడవ దూత తన పాత్రను వాయుమండలముమీద కుమ్మరింపగా - సమాప్తమైనదని చెప్పుచున్న యొక గొప్ప స్వరము గర్భాలయములో ఉన్న

సింహాసనమునుండి వచ్చెను. అప్పుడు మెరుపులును ధ్వనులును ఉరుములును పుట్టెను, పెద్ద భూకంపమును కలిగెను. మనుష్యులు భూమిమీద పుట్టినది మొదలుకొని అట్టి మహా భూకంపము కలుగలేదు, అది అంత గొప్పది. … ప్రతి ద్వీపము పారిపోయెను, పర్వతములు కనబడకపోయెను. అయిదేసి మణుగుల బరువుగల పెద్దవడిగండ్లు ఆకాశమునుండి మనుష్యులమీద పడెను … (16:17–21).

Burton Coffman యిలా రాశాడు: "ఇక్కడ ఏ విధమైన 'యుద్ధము' ప్రస్తావించ బడలేదని గమనించు."[36] James Efird అలాటి భావననే వ్యక్తపరచాడు:

ఈ పాత్రల చక్రంలో ఆర్మగెద్దోను వర్ణన యొక్క రమ్యమైన దృశ్యమేమంటే, ఏ యుద్ధము చేయబడలేదు. వారు యుద్ధంకొరకు పోగయ్యారు, (మాదిరియైన అపొకలిప్టిక్ విధానంలో) దేవుడు జోక్యం పుచ్చుకొని యుద్ధం లేకుండగనే తన ప్రజల శత్రువులను లయపరచాడు.[37]

అక్షరార్థుల ఉద్రేకం పుట్టించే దృశ్యాలవలె గాక, రణరంగము యొక్క యిరువైపుల నుండి ఏ మానవ సైన్యాలు ఒకదానిని ఒకటి ఎదుర్కోలేదు సరిగదా, ఏ కాల్పులూ జరుగలేదు. అయితే, దుష్ట సంబంధులైన బలగాలు సమకూడి వచ్చినప్పుడు, దేవుడు ముందుకు వచ్చాడు ఆయన ఉగ్రత వారిమీద పడింది – అది మెరుపులును, భూకంపమును, వడగండ్లగా సింబలైజ్ చేయబడింది. అది ఆరంభించే సమయానికి ముందుగానే సమస్త కార్యం ముగిసిపోయింది.

"యుద్ధం" యొక్క తక్కిన రెండు వృత్తాంతాలను ముందుగా వీక్షించు, ప్రతి విధానంలోను యిదే పద్ధతియైనట్టు నీవు చూడగలవు: 19వ అధ్యాయంలో యోహాను యిలా చెప్పాడు, "మరియు ఆ గుఱ్ఱముమీద కూర్చున్నవానితోను [ప్రభువైన యేసుతోను] ఆయన సేనతోను యుద్ధముచేయుటకై ఆ క్రూరమృగమును భూరాజులును వారి సేనలును కూడియుండగా చూచితిని" (19 వ.). ఏదియెలాగున్నా, యుద్ధం యొక్క వర్ణన యివ్వబడలేదు. పైగా, "అప్పుడా మృగమును, … అబద్ధ ప్రవక్తయు, పట్టబడి" వారిద్దరు గంధకముతో మండు అగ్నిగుండములో ప్రాణముతోనే పడవేయబడగా (20 వ.) వారి అనుచరులు ఆకాశ పక్షులకు ఆహారముగా పడవేయబడ్డారు (21; 17, 18 వచనాలు కూడ చూడు).

20వ అధ్యాయంలో సాతాను "జనులను మోసపరచి వారిని యుద్ధమునకు పోగు చేయుటకై" బయలుదేరాడు (8ఎ వ.). సాతాను జనులను పోగుచేసి పరిశుద్ధుల శిబిరమును ముట్టడివేయగా, "పరలోకములోనుండి అగ్ని దిగివచ్చి వారిని దహించెను" (9బి వ.), మరియు "అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను" (10ఎ వ.). యుద్ధమే జరుగలేదు.

అనావశ్యమైన దాన్ని మోసగించే రిస్కునొద్ద, దీన్ని మరల చెప్పనిమ్ము, " 'ఆర్మొగెద్దోను' యుద్ధం లేదు."[38]

Homer Hailey యిలా రాశాడు, "ఉత్తర పాలస్తీనాలో భవిష్యత్తులో ఎప్పుడో రెండు మానవ సైన్యాల మధ్య భౌతికమైన మిలిటరీ యుద్ధం జరుగుతుందనేది పూర్తిగా

లేఖనాధారం లేనిదై ప్రకటన యొక్క స్వభావానికిని, ఉద్దేశానికిని పరాయిదైయుంది."[39] Coffman ఏకీభవించుతూ, "భూ సంబంధమైన రణ భూమిలో మిక్కిలి బ్రహ్మాండమైన పోరుగా 'ఆర్మగెద్దోను యుద్ధమని' పిలువబడే భావన అంతా సంపూర్ణంగా తార్కిక విరుద్ధం, తప్పుడు భావన, క్రీస్తు బోధ అంతటికి విరుద్ధమైనది."[40] "అక్షరార్థమైన, భౌతికమైన యుద్ధంగా ఒకడు ఎదురు చూచినట్టయితే, మూడు కప్పల కమిటీచే ఆ సైన్యం నడిపించబడాలని అతడు ఎదురు చూడాలి" అని Ray Summers చేర్చాడు.[41]

Rubel Shelly యిలా అడిగాడు, "వారి కాలం దాటి 19, 20 శతాబ్దాల తరువాత జరుగబోయే యుద్ధాన్ని గూర్చిన తేటబడని వార్త వినడంవలన మొదటి శతాబ్దపు క్రైస్తవులకు ఏమి ఆదరణ, అభయము, ప్రోత్సాహము లభిస్తుంది?"[42] విదితమైన వార్త ఏమంటే – "ఏమీ లేదు." వారి శత్రువులు ప్రభువుచే ఓడింపబడతారని యోహాను పాఠకులు ఎరుగవలసియుంది – ఆ అభయమే ప్రకటన 16 వారికిస్తుంది.[43]

## ముగింపు

నీవు నమ్మకమైన దేవుని బిడ్డవైయుంటే, "ఆర్మగెద్దోను యుద్ధము" అనబడుతుందే, దాని విషయమై నీవు ఏ దిగులూ చెందనవసరం లేదు. ఆ యుద్ధం సంగతి ప్రభువే చూచుకుంటాడు.

మరోవైపు, మనం అక్కర చూపవలసిన యుద్ధం ఒకటుంది: "ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము" (ఎఫెసీయులకు 6:12).[44] ఇది యుద్ధం, "ప్రేలుడుతో, గుండుతో చేసేది కాదు ప్రాణంతో, ఆత్మతో చేసేది."[45] "మానవ హృదయాలనే రణరంగాలమీద ఈ యుద్ధ పోరాటం జరుగుతుంది."[46] (రోమా 7:21 చూడు.) మనం ఎవరిని సేవిస్తామో కోరుకొని అనుదినం పోరాడే యుద్ధమిది (యెహోషువ 24:15). దేవుడు మన పక్షంగా ఉండగా మనం జయించే యుద్ధమిది:[47] "అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగ మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" (1 కొరింథీయులకు 15:57)!

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

"ఆర్మగెద్దోను!" అని గాని, "యుద్ధం కాని ఆర్మగెద్దోను" అనే వేరే పేర్లు ఈ పాఠానికి పెట్టవచ్చు. "నీవు పట్టించుకోనవసరం లేని యుద్ధం" అని ఎక్కువ వ్యక్తిగత వర్తింపుతో నీవు ప్రసంగం చేయగోరవచ్చు – మరియు నీవు పట్టించుకోవలసింది "ఆర్మగెద్దోను యుద్ధం" అనబడేదాన్ని గూర్చి మొదటి భాగం, వ్యక్తిగత హృదయం మీద జరిగే యుద్ధాన్ని గూర్చి రెండవ భాగంలో గడపవచ్చు West[48] మరియు Baldinger[49] హృదయం మీద జరిగే యుద్ధాన్ని గూర్చి బహు శ్రేష్ఠమైన విషయాన్ని వ్రాశారు.

## సూచనలు

[1]కొనసాగించే చరిత్ర విధానాన్ని అనుసరించేవారు సాధారణంగా, ఈ మూడు యుద్ధాలు చరిత్రలో జరిగే మూడు వేరైన యుద్ధాలుగా అభివర్ణిస్తారు. నేడు కేవలం కొందరే ఆ విధానాన్ని అనుసరిస్తున్నందున, ఈ పాఠంలో నేను దాన్ని డీల్ చేయను. కొనసాగించే చరిత్ర విధానంలోని బలహీనతల చర్చకొరకు, ప్రకటన, 1వ పుస్తకంలో కన్పించే "మంచిగా ప్రారంభిస్తే సగం జరిగించినట్టే" అనే పాఠంలో చూడు. [2]"Making war"ను గురించి ప్రకటన యితర రెఫరెన్సులను కలిగియున్నది కాని గ్రీకులో ఏ లేఖన భాగం కూడ "the battle"ను గూర్చి పలుకదు. [3]*Ton polemon* అనే ప్రయోగంలో *ton* అనే పదం ఆంగ్లంలో "the" అనే మాటకు సమానమైయుంటుంది. [4]16వ అధ్యాయంలో వర్ణింపబడినట్టుగా, ఈ పుస్తకంలో కన్పించే "ఏడు పాత్రల" ఉదాహరణ "యుద్ధం" యొక్క వివరణయై ఉంది. [5]"తుంపుల పాత్రధారులు" డ్రామాలో అల్ప భాగాలను ఆడేవారు (వారు చెప్పేదిగాని చేసేది గాని, "చిన్న భాగాలే"). ఘట సర్పము, మృగము, అబద్ధ ప్రవక్త, కప్పలు, రాజులు, సైన్యాలు తమకు ప్రధాన భాగాలున్నట్టు తలంచారు, కాని ప్రభువువారికే నడిపించే పాత్ర ఉంది. [6]అటు ఘటసర్పానికిని, యిటు క్రూరమృగానికిని ఏడు తలలున్నాయి. కాని వాటిలో ప్రతి ఒక్కటి ఒకే "నోరు" కలిగి మాట్లాడాయి. మనం కేవలం దర్శనాన్ని చూస్తున్నామే గాని, అక్షరార్థంగా నిజమైనదాన్ని కాదు. [7]"Coming" అనే పదం తర్జుమాదారులచే కలపబడింది. కప్పలు కక్కివేయబడ్డాయని కొందరు రచయితలు తలంచుతారు. [8]అపవిత్రాత్మలే కప్పలని యోహాను అనలేదు. అయితే అవి కప్పలవంటివి. దర్శనంలో అవి కప్పలను పోలినవైయున్నట్టు ఊహించబడింది. అవి కప్పలను పోలి ఉన్నాయి. (ఈ విధంగా మన ఉదాహరణ మూడు కప్పలను చూపుతోంది), కాని అదే విషయం కాకపోవచ్చు కూడా. ఆత్మల గుణలక్షణాలకు సంబంధించి మరొకటి యోహాను మనస్సుకు తట్టియుండవచ్చు అది అతనికి కప్పలను గుర్తు చేసియుండవచ్చు. [9]లేవీయులకు 11లో కప్పలు ప్రత్యేకించి ప్రస్తావించబడలేదు; కాని అది భూ జంతువుగా భావించినట్టయితే, అది అపవిత్రమే ఎందుకంటే చీలిన గిట్టలు దానికి లేవు; అది నెమరువేయదు. అది నీటి జంతువుగా భావించినట్టయితే, అది అపవిత్రమే ఎందుకంటె దానికి పొలుసులు ఈకలు లేవు. [10]ఇతర రచయితలు కప్పల యొక్క అసహ్యకరమైన స్వభావాన్ని నొక్కి చెప్పారు, నేడు కూడా, కప్పలు విసికించే జీవులుగా భావింపబడతాయి. సముద్ర మృగానికిని, భూమృగానికిని ప్రత్యేకించి తగిన ప్రతినిధులుగా కప్పలను కొందరు రచయితలు గుర్తించారు, (అవి భూమిమీదను నీటిలోను నివసింపగలవు గనుక).

[11]U.S. సైన్యానికి ఆఫీసరులను తయారుచేసే అవకాశం కలిగింది, West Point మీ దేశంలో ఆలాటిది ఏదైనా ఉంటే చెప్పు. [12]Kermit అనేది U.S.లోని పేరుపొందిన కీలు బొమ్మ, "The Muppet Show" అనే విద్యాసంబంధమైన చిన్న పిల్లల వినోద కార్యక్రమంలో అది ఒక భాగమైయుంది. నీ శ్రోతలకు ఎరుకైనదానిని ప్రయోగించు. [13]అవును, దేవుడు వాటిని ఉద్దేశించినది కప్పలుగా ఉండాలనే, దేవుని లోకం అవి వాటి నియమిత భాగాన్ని నింపుతాయి. కొన్ని రకాల కప్పల కాళ్లను నరులు తింటారని నాకు తెలుసు, ప్రకృతి గొలుసులో కప్పలు ఆహారంలో భాగమైయున్నాయి, ప్రయోజనకరమైన విషయములను కొన్ని కప్పలనుండి సేకరిస్తారు, పరిశోధన కొరకు కప్పలను వినియోగిస్తారు. ఒక విషయం చెప్పడానికి అతిశయోక్తిని వాడాను. [14]దయ్యాలు ఆత్మలే అయ్యున్నందున, "దయ్యముల ఆత్మలు" అనేది తగిన తర్జుమా అని చెప్పబడింది. Phillips తర్జుమా (J. B. Phillips, *The New Testament in Modern English*)లో "diabolical spirits" అని ఉంది. [15]ఈ పుస్తకంలో ముందుగా కన్పించే "మహా మోసగాడు" (గొప్ప మోసగాడు) అనే పాఠంలో 13:13–15పైనున్న కామెంట్స్‌ను చూడు. [16]లోకంలోని యితర ఏలికల మీద రోముకున్న పలుకుబడిని 17వ అధ్యాయం నొక్కి చెప్తుతుంది (17:2, 12, 13). [17]D. T. Niles, *As Seeing the Invisible: A Study of the Book of Revelation* (New York: Harper & Brothers, 1961), 85. [18]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 192-93. [19]Jim McGuiggan, *The Book of Revelation*, Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 242. [20]నీవు దీన్ని ప్రసంగంగా వాడినట్టయితే, గత పాఠంతో కలపకుండ, 15వ వచనం మీద నీవు కామెంట్ చేయవలసియుండవచ్చు. గత పాఠంలో నేను దాన్ని క్లుప్తంగా చెప్పాను. ప్లాను చేయబడిన యుద్ధం పతనమవ్వడానికే నియమింపబడింది.

[21]"Smooth breathing" యొక్క గుర్తు apostropheలా ఉంటుంది; "rough breathing" యొక్క గుర్తు apostrophe reversedగా ఉంటుంది. [22]"Armageddon" అనే స్పెల్లింగ్‌కును, భావానికిని సంబంధించిన ఒక సమస్య ఏమంటే, ప్రకటనలో ఈ ఒక్కసారే తప్ప లేఖనాల్లో అది మరెక్కడా కన్పించదు. [23]"మెగిద్దో" యొక్క అర్థం వివాదాస్పదమయ్యింది. దాని అర్థం "సైన్యముల చోటు" లేక "వధ స్థలము" అని కొందరు తలంచుతారు. [24]John D. Davis, *A Dictionary of the Bible,* 4th rev. ed. (Grand Rapids, Mich.: Baker Book House,

1956), 489. [25]పేరు చెప్పబడని చరిత్రకారుడు Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 91. బైబిల్లో ప్రస్తావింపబడని అనేక ప్రాముఖ్యమైన యితర యుద్ధాలు మెగిద్దో వద్ద జరిగాయి (అందు నెపోలియన్ బోనాపార్టే కూడ అక్కడే యుద్ధం చేశాడు), అవి ప్రస్తావింపబడలేదు ఎందుకంటె లేఖన భాగానికి అవి సంబంధించినవి కావు. [26]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co,. 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 209. [27]Baldinger, 90. [28]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 336. [29]మెగిద్దో పట్టణం దాని పేరును దానికి అతి సమీపంగా ఉన్న మైదానానికి యిచ్చింది. [30]George Eldon Ladd, *A Commentary on the Revelation of John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 216.

[31]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 301. [32]Morris, 193. [33]G. R. Beasley-Murray, *The Book of Revelation,* The New Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 245. [34]M. Robert Mulholland Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 271. [35]"మలుపు"పై నోట్సుకు "మన సంకటములకు దేవుని నిందించుట" అనే పాఠంలో చూడు. [36]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 376. [37]James M. Efird, *Revelation for Today* (Nashville: Abingdon Press, 1989), 101. [38]"యుద్ధము" అనే పదం ప్రకటన ఉపయోగిస్తున్నందున, "యుద్ధం లేదని" చెప్పడం మీ శ్రోతలకు తికమకగా ఉండవచ్చు. "యుద్ధం" చేయాలనే ఉద్దేశంతో దుష్ట సైన్యాలు (శక్తులు) సమకూర్చబడిన సంగతి వాస్తవం. అయితే యుద్ధం జరగలేదే. స్కూలులో యిద్దరు పిల్లలు దెబ్బలాడుకోబోతున్నారు అంతలో ఉపాధ్యాయుడు వచ్చి వారిని నిలుపు చేశాడు. ఈలాగున నిజంగా యుద్ధం (పోరు) జరుగలేదు. [39]Hailey, 336-37. [40]Coffman, 376.

[41]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 189. [42]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 98. [43]మన శత్రువులు ప్రభువుచే ఓడింపబడతారనే అభయం 16వ అధ్యాయం మనకు కూడ యిస్తుంది. [44]ప్రతి వ్యక్తియు చేసే ఆత్మసంబంధమైన యుద్ధాన్ని కొందరు రచయితలు "ఆర్మగెద్దోనుగా" సూచించారు. వారి ఉద్దేశాలేమంటే (1) పాలస్తీనాలో భూతలంలోని ఒక చోట ఆర్మగెద్దోను యుద్ధం జరుగదని చూపడం; (2) లెక్కించబడే యుద్ధం భౌతికమయ్యింది కాదు ఆత్మసంబంధమైనదేనని నొక్కి చెప్పడం; (3) వ్యక్తిగతమైన వర్తింపు చేయడం. ఏది కాకపోయినా, మన పోరాటాలను "ఆర్మగెద్దోనుగా" అభివర్ణించడం తికమకగా ఉంటుంది. గనుక అలా చేయ నేను కోరుకోను. "నీ వ్యక్తిగతమైన ఆర్మగెద్దోనులు," "చిన్న ఆర్మగెద్దోనులు" అని కొందరు తమ ప్రయోగాలను చేస్తూ ఉంటారు. ఈ విషయంలో నీ సొంత తీర్మానం చేసికో. [45]Owen L. Crouch, *Expository Preaching and Teaching: Revelation* (Joplin, Mo.: College Press Publishing Co., 1985), 287. [46]W. B. West, Jr., *Revelation Through First-Century Glasses,* ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 110. [47]ఈ పాఠాన్ని ప్రసంగంగా వాడినట్టయితే, దేవునితో సరియైన సంబంధం నీ శ్రోతలు కలిగియుండేలా నీవు చెప్పగోరవచ్చు – వారు విజయం పొంద ఆయన వారికి సహాయపడునట్లు. ఆయా గుంపుల జనులు ప్రభువుకు లోబడునట్లుగా ఎలా ప్రోత్సహించవలెనో ఈ పుస్తకంలో ముందుగా వ్రాయబడిన దానిని రివ్యూ చేయి. [48]West, 110-13. [49]Baldinger, 92-94.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రకటనలో "యుద్ధ" వర్ణనలెన్ని ఉన్నాయి? ఆలాటి "యుద్ధాలు" గ్రంథంలో ఎన్ని వర్ణించబడ్డాయి?
2. మూడు అపవిత్రాత్మలు "కప్పలవలె" అని పలుకబడింది ఎందుకని నీవు తలంచుతావు? (నీకు కప్పలంటే యిష్టమా?)
3. "యుద్ధం" కొరకు కప్పలు జనములను పోగుచేశాయి. అయితే అది ఎవరి యుద్ధం? ఎవరి షరత్తులమీద ఆ యుద్ధం జరుగుతుంది?
4. కొన్ని తర్జుమాల్లో "Armageddon" అని మరి కొన్నింటిలో "Har-Magedon" అని ఎందుకు ఉన్నాయి?
5. "Har-Magedon" అనేదానికి అర్థం ఏమైయుంటుంది?
6. "మెగిద్దో పర్వతం" అనే పేరు భూగోళంలో నీవెక్కడైనా కనుగొనగలవా?
7. మెగిద్దో దేనికి పేరుపొందింది? "మెగిద్దో పర్వతం" అనే ప్రయోగం సాతాను సైన్యం కూడే స్థలమని నీవెందుకు అనుకుంటావ్?
8. సైన్యం సమకూడిన తక్షణమే ఏమి జరిగింది? నిజంగా జరిగే యుద్ధాన్ని గూర్చి 16వ అధ్యాయం చెప్పుతుందా? 19వ అధ్యాయం గాని 20వ అధ్యాయం గాని?
9. భవిష్యత్తులో ఉత్తర పాలస్తీనాలో మనుష్యుల మధ్య భౌతిక యుద్ధం జరుగుతుందని బైబిలు ఏమైనా చెప్పిందా?
10. ఏ యుద్ధం మనకు అక్కరగా ఉండాలి?




కప్పలవంటి మూడు అపవిత్రాత్మలు (16:13)